# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక




## ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

### 400 సీట్లు లక్ష్యం కోసం పోరాడుతున్నాం

### బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతున్నామని అన్నారు. 400కు పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో తాము పోరాడుతున్నామని పశ్చిమబెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో

..మిగతా 2లో


సంపుటి: 2 | సంచిక: 35 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 15 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


## ప్రసంగాలతో జాగ్రత్త

### అగ్రనేతలకు ఇసి హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం): దేశంలో లోక్‌సభ ఎన్నికల సందడి కొనసాగుతోంది. మొత్తం ఏడు విడతల పోలింగ్‌లో ఇప్పటివరకు నాలుగు విడతలు ముగిశాయి. మరోవైపు.. ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీలు తమదైన విమర్శనాస్త్రాలతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రచార ఉపన్యాసాల విషయంలో అగ్ర నేతలకు ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఎన్నికల వేళ ఆయా పార్టీల అగ్ర నాయకుల నుంచి మంచి ప్రసంగాలను ఆశిస్తారని.. దీంతో వారు ఆమేరకు నడచుకోవాలని సూచించింది. దేశ సామాజిక నిర్మాణాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకుగాను తదుపరి ప్రచారంలో తమ ప్రసంగాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని స్పష్టంచేసింది. మార్చి 16న సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈక్రమంలోనే ఎన్నికల కోడ్ అమలుపై ఈసీ తాజాగా తన రెండో నివేదికను విడుదల చేసింది. తమవద్ద నమోదైన 90 శాతానికిపైగా ఫిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించింది.

# 13 ఎంపీ స్థానాలు గెలవబోతున్నాం

### కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ సాధిస్తున్నాం

### బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు

### మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మే 14 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉ ంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉ ంటే అంచనా వేయడం సులువు. భారాస శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి. భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని

..మిగతా 2లో



## వారణాసిలో మోడీ నామినేషన్

### వరుసగా మూడోసారి ఇక్కడినుంచే పోటీ

### కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి

వారణాసి, మే 14 (ప్రభాత ఉదయం): సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి

..మిగతా 2లో





## ప్రజలు ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

భూపాలపల్లి మే 14 (ప్రభాత ఉదయం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం (మం) ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు విజయరమణ రావు, మక్కాన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ, అడ్డూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యేలను స్వామి వారి శేష వస్త్రాలతో మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు. అనంతరం.. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. అనంతరం.. ధన్వాడలో మంత్రి శ్రీధర్ బాబు స్వగృహంలో డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడం తన జన్మధన్యమన్నారు. రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ విజయానికి ఓటు వేసిన ప్రజలకు

..మిగతా 2లో

## రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్, మే 14 (ప్రభాత ఉదయం): తెలంగాణలో రాగల మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి

..మిగతా 2లో



## కుక్క దాడిలో పసికందు మృతి

### ఆవేశంలో కుక్కను చంపిన దంపతులు



వికారాబాద్, మే 14 (ప్రభాత ఉదయం): వికారాబాద్ జిల్లా తాండూర్‌లో విషాదం నెలకొంది. గౌతాపూర్‌లోని నాపరాతి పాలిష్ యూనిట్‌లో దత్తు, లావణ్య అనే దంపతులు కూలీలుగా పని చేస్తున్నారు. అయితే పాలిషింగ్ యూనిట్ యజమాని ఓ పెంపుడు కుక్కను పెంచుకుంటున్నాడు. ఈ కుక్క దత్తు కుమారుడు సాయినాథ్(5 నెలలు)పై దాడి చేసి చంపింది. దాంతో ఆగకుండగ ఆ పసికందును కండ కండలు పీక్కుతిన్నది. దీంతో బిడ్డను కోల్పోయామన్న బాధలో దత్తు అతని భార్య కలిసి పెంపుడు కుక్కపై దాడి చేసి చంపారు. సాయినాథ్ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చనిపోయిన బిడ్డను గుండెలకు హత్తుకుని రోదించిన తీరు అందర్నీ కంటతడి పెట్టించింది.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

### ఈవీఎంలను చేర్చి సీలు వేసిన అధికారులు




హైదరాబాద్, మే 14 (ప్రభాత ఉదయం): తెలంగాణ వ్యాప్తంగా ఇవిఎలంను ఆయా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు. భద్రతా బలగాల సమక్షంలో వీటిని ఆయా కేంద్రాలకు చేర్చారు. సిసి కెమరాలను ఇప్పటికే అమర్చారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలు మోహరించారు. ఆయా స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. అలాగే స్ట్రాంగ్ రూముల వద్ద 144 సెక్షన్ అమలులో

..మిగతా 2లో

## పార్లమెంట్ ఎన్నికల తర్వాత
# ప్రాంతీయ పార్టీలదే హవా

### కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



రాజన్న సిరిసిల్ల మే 14 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. ఐదు నెలలు టైం పాస్‌గా నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు.

**బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది..**

పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయి. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు..**

ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చింది. క్షేత్ర స్థాయిలో బాగాలేదు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.



## నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై సీఎం సమీక్ష

హైదరాబాద్, మే 14 (ప్రభాత ఉదయం): నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న మూడు ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులతో సీఎం సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో దృష్టి సారించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 34 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 33 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేసి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. కాగా.. నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికకు సంబంధించి మూడు ప్రధాన పార్టీలు అభ్యర్థులను ఖరారు చేశాయి. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలో నిలవగా.. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మరోసారి అధిష్ఠానం అవకాశం కల్పించింది. అయితే.. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 మార్చిలో ఎన్నికలు జరిగాయి.



## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

మొదటి పేజీ తరువాయి...

ఉంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశారు. అగ్నిమాపక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ ప్రక్రియ ముగిసింది. నిన్న ఉదయం 7 గంటల పోలింగ్ మొదలవగా సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సరైన సమయానికే పోలింగ్ ముగియగా.. మరికొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద మాత్రం రాత్రి 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల లోపు క్యూలో నిల్చున్న ఓటర్లకు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 11 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 64.74శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

## 13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

మొదటి పేజీ తరువాయి...

లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు.



## వారణాసిలో మోడీ నామినేషన్

మొదటి పేజీ తరువాయి...

అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు.

## ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

మొదటి పేజీ తరువాయి...

ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్ పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ఠ అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయం మమతా బెనర్జీ గుర్తుంచుకోవాలన్నారు.



## రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

50 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఆవర్తనం ఏర్పడిందని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాలు నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని.. ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే ఈ వర్షాల కారణంగా ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వివరించారు.

## ప్రజలు ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారు

మొదటి పేజీ తరువాయి...

ధన్యవాదాలు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిలబడాలని ప్రజల ఆస్తులు దేశానికే అందాలని ఎన్నికల్లో పాల్గొన్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. రాష్ట్రంలో సుమారు 12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడపోతుందని పేర్కొన్నారు. రాహుల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని భావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్ ను రెచ్చగొట్టడానికి చూసాయని ఆరోపించారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని భట్టి విక్కమార్క చెప్పారు.




## ఆగని బెదిరింపు మెయిల్స్

### తాజాగా తిహార్ జైలుకు!

న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం): దేశ రాజధాని ఢిల్లీలో కొద్ది రోజులుగా వరుస బాంబు బెదిరింపు మెయిల్స్ కలకలం రేపుతున్నాయి. తాజాగా తిహాడ్ జైలుకు ఇలాంటి బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో జైలు అధికారులు పోలీసులను అప్రమత్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న బాంబు స్క్వాడ్ సిబ్బంది కీలక నేతలు సహా ముఖ్యమైన ఖైదీలు ఉన్నచోట్ల సోదాలు చేపట్టినట్లు తెలుస్తోంది. నెల రోజుల వ్యవధిలో ఇలా బెదిరింపు మెయిల్స్ రావడం ఇది నాలుగోసారి. వరుస బెదిరింపులు రావడంతో నగరవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇటీవల ఢిల్లీలోని నాలుగు ఆస్పత్రులకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేయగా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అంతకుముందు నగరంలోని 20 ఆస్పత్రులు సహా ఇందిరాగాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకి అదేరోజు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. 150కి పైగా పాఠశాలలకు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో ఢిల్లీ వాసులు ఉలిక్కిపడ్డారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పాఠశాలలన్నింటికీ ఒకే ఐపీ అడ్రస్ నుంచి మెయిల్స్ వచ్చినట్లు గుర్తించారు. మరోవైపు జైపూర్, లఖ్‌నవూలోని స్కూళ్లకు ఇలాంటితరహా బెదిరింపులే వచ్చాయి. ఈ నేపథ్యంలో 37 పాఠశాలలను ఖాళీ చేయించారు. ఆ తర్వాత అక్కడ ఎలాంటి అనుమానాస్పద పదార్థాలు లభ్యం కాకపోవడంతో అదంతా బూటకమని తేలింది.

## ఢిల్లీ మద్యం కేసులో ఆప్‌ను నిందితుల జాబితాలో చేరుస్తాం: ఈడీ

న్యూఢిల్లీ, మే 14 (ప్రభాత ఉదయం): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్‌ఆద్మీపార్టీ పేరును నిందితుల జాబితాలో చేర్చనున్నట్లు ఢిల్లీ హైకోర్టుకు ఈడీ వెల్లడించింది. ఇదే జరిగితే.. ఈ దర్యాప్తు సంస్థ చరిత్రలో తొలిసారి ఓ జాతీయ పార్టీ పేరును నిందితులుగా ప్రస్తావించినట్లవుతుంది. ఆప్ నేత, ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్‌పై జరిగిన విచారణలో భాగంగా.. ఈ కేసులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేస్తామని, అందులో పార్టీ పేరు ఉంటుందని ఈడీ తెలిపింది. మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్ధిదారు ఆమ్‌ఆద్మీ పార్టీ అయినప్పుడు.. ఆ పేరును నిందితుల జాబితాలో ఎందుకు చేర్చలేదని గతేడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ నేపథ్యంలో ఈడీ దీనిపై కసరత్తు ప్రారంభించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో వివిధ వ్యక్తుల నుంచి అందిన రూ.100 కోట్ల ముడుపులను ఆప్.. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వినియోగించిందని ఈడీ ఆరోపించింది. తాజాగా సిసోదియా బెయిల్‌ను వ్యతిరేకిస్తూ.. అనుబంధ ఛార్జిషీట్ గురించి ప్రస్తావించింది. సార్వత్రిక ఎన్నికలు పతాక స్థాయికి చేరిన వేళ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఇటీవల సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఒక జాతీయ పార్టీ అధినేతగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తూ జూన్ 1 వరకు బెయిల్ ఇచ్చింది. బయట ఉన్నన్ని రోజులు ముఖ్యమంత్రి కార్యాలయం/ సచివాలయానికి వెళ్లరాదని, అధికారిక దస్త్రాలపై సంతకాలు చేయరాదని ధర్మాసనం షరతు విధించింది. అయితే, లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి పొందాల్సిన అత్యవసర దస్త్రాలపై సంతకం చేయడానికి మాత్రం మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కేసులో జైలుకెళ్లిన ఆప్ నేత సంజయ్‌సింగ్‌కు బెయిల్ లభించగా.. సిసోదియాకు మాత్రం ఇంతవరకు ఊరట దక్కలేదు.



# గురుకుల పాఠశాల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మిషన్ భగీరథ సాంకేతిక లోపాలను సరిదిద్దుకోవాలి**

**కమ్మదానం గురుకుల పాఠశాలతో పాటు మిషన్ భగీరథ సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



గురుకుల పాఠశాలలో సమస్యల ను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్,మే 14(ప్రభాత ఉదయం):మిషన్ భగీరథ వృధా నీటితో పాటు వర్షాలు పడ్డ సమయంలో వస్తున్న ప్రవాహంతో కమ్మదనం గురుకుల పాఠశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అలా జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు.ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తదితర విద్యార్థులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తెచ్చారు.దీంతో ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించారు.మంగళవారం స్థానిక కమ్మదనం గురుకుల పాఠశాలను అలాగే భగీరథ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు.మిషన్ భగీరథకు సరఫరా అవుతున్న నీటి విషయంలో సాంకేతిక లోపాలతో నీరు వృధాగా పాఠశాలల్లోకి వస్తుందని ఆ సమయంలో సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో నీరంతా గురుకుల పాఠశాలలోకి ప్రవేశిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తెలిపారు.అయితే అదే సమయంలో వర్షాలు పడ్డప్పుడు కూడా నీరు పాఠశాలల్లోకి చేరుతుండడంతో పాఠశాల క్రీడా ప్రాంగణంతో పాటు విద్యార్థుల తరగతి గదులలోకి కూడా నీరు చేరుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ఈ వృధా నీరు రాకుండా తమ గురుకుల పాఠశాలలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ను ప్రిన్సిపాల్ విద్యాలత కోరారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూద్దాం ..గురుకుల పాఠశాలలో వర్షం నీటితో పాటు మిషన్ భగీరథ నీటి సమస్య పాఠశాల విద్యార్థులకు అనేక సమస్యలు ఏర్పడుతున్న విషయమై ఎమ్మెల్యే శంకర్ మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు,డిఈ సందీప్,ఏఈ రూప తదితర అధికారులతో సంఘటన స్థలంలో పిలిచి మాట్లాడారు.ఈ సమస్యను అధిగమించాలని గురుకుల పాఠశాలకు వస్తున్న వృధా నీరు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు.అదేవిధంగా పాఠశాల లోతట్టుగా ఉండటం వల్ల వర్షం నీరు వస్తుందని దీనిని మళ్లించేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణులకు ఈ వృధా నీరు అవసరమయ్యేలా తాగడానికి ఈ నీరు జంతువులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ నీరు పాఠశాలకు రాకుండా ఇతర స్థలానికి మళ్ళించి అక్కడ ఒక నాలుగు ఎకరాల వరకు స్థలం చూసి ఆ నీటిని అందులో మళ్లించాలని అధికారులకు చెప్పారు.అయితే ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతానని ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమ్మదనం గురుకుల హెచ్ఎం విద్యాలత,మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్,ఏఈ రూప,ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బాబర్ అలీ ఖాన్,కమ్మదనం ఎంపీటీసీ బొమ్మ అరుణ అంజయ్య గౌడ్,దేవగిరి నవీన్,లింగారెడ్డిగూడెం అశోక్,చందు,రాజు, రాఘవేందర్,శ్రీశైలం, యాదయ్య తదితరులు ఉన్నారు.



జన్మదినం సందర్భంగా సంతోష్ ను సన్మానిస్తున్న మిత్రులు

# ఘనంగా గూడెం సంతోష్ జన్మదిన వేడుకలు

**సంతోష్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు**

రాజేంద్రనగర్, మే 14(ప్రభాత ఉదయం) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ కు చెందిన గూడెం సంతోష్ జన్మదిన వేడుకలను మిత్రులు, అభిమానులు, కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం బంధుమిత్రులతో పాటు శ్రేయోభిలాషులు సంతోష్ ను కలిసి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రాత్రి కాళీ మందిర్ ప్రాంతంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్, బీజేపీ సీనియర్ నాయకుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తోటి స్నేహితులు సంతోష్ ను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ వేడుకల్లో స్నేహితులు పిట్టల రవీందర్ ముదిరాజ్, బొట్టు మల్లేష్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, రమణారెడ్డి, గూడెం నరసింహ రెడ్డి,గుండాల వెంకటరెడ్డి,కిషోర్ బాయ్, రాం బాయ్, బాబురావు తో పాటు స్నేహితులు పాల్గొన్నారు.



# కృష్ణా నదికి వరద నీళ్లు వచ్చాయి

మక్తల్, మే 14(ప్రభాత ఉదయం)కృష్ణా నదిలో మంగళవారం మధ్యాహ్నం వరద నీటితో కలకలలాడుతుది. ఎగువ నారాయణపూర్ డ్యాం వదిన నీళ్లు దిగువ జూరాల ప్రాజెక్టు వైపు పరుగెడుతూతున్నాయి. మక్తల్ నియోజకవర్గంలో ప్రజలకు తాగునీరు సరఫరా చేసే మిషన్ భగీరథ పథకానికి ఇబ్బంది తోల్గిపోయింది. మంగళవారం మధ్యాహ్నం నుండి నదిలో చిన్న పాయలుగా వచ్చిన వరద పెరిగి నదిలో రెండు దత్త క్షేత్రాలను దర్శించుకునేందుకు భక్తులు వేసిన తాత్కాలిక రోడ్డు వరద తాకిడికి కొట్టుకపోయింది. మక్తల్ నియోజకవర్గంలో క్రిష్ణా నది ఒడ్డున ఉన్నా వల్లవాపురంలోని దత్త మఠంలో కోలువై ఉన్నా అతి పురాతన మైన దత్త క్షేత్రం .నది మధ్యలో ఉన్న కురుమ గడ్డలో కోలువైఉన్న దత్తాత్రేయ శ్రీపాద శ్రీవల్లభుని దర్శించుకు నెందుకు నదిలో వేసిన తాత్కాలిక రోడ్డు వరద తాకిడికి కొట్టుకుపోయింది.వదరనీటిని గుర్తించిన జాలర్లు భక్తులను అప్రమత్తం చేయడంతో పెను ప్రమాదమే తప్పింది. కృష్ణా నదిలో నీరు అడుగంటడంతో మే నెలలో తాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుందని స్తానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకేళ్ళగా తాగునీటి అవసరాల కోసం రెండు టీఎంసీల నీటిని వదలాలని కర్ణాటక ప్రభుత్వం రిక్వెస్ట్ పెట్టగా నాలుగు రోజుల క్రితం నారాయణపూర్ డ్యాం నుండి దిగువ క్రిష్ణ నదిలోకి 1.9 టిఎంసి నీటిని నారాయణపూర్ డ్యాం నుండి దిగువ కృష్ణ నదులోకి నీటినీ వదిలారు. మంగళవారం మధ్యాహ్నం మక్తల్ నియోజకవర్గం లోని సరిహద్దు లోకి వరద ప్రబావం పేరిగింది.మంగళవారం రాత్రి వరకు జూరాల డ్యాంలో చేరుకుంటాయని.అదికారులు అంటున్నారు ఇకమే నెల అంతా తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు అంటున్నారు.



కౌంటింగ్ కేంద్రానికి ఈవీఎంలను తరలిస్తున్న అధికారులు

# చేవెళ్ల పార్లమెంట్ కౌంటింగ్ కేంద్రం బిఎస్ఐటి స్ట్రాంగ్ రూమ్‌లో పటిష్టమైన భద్రతతో ఈవీఎంలు

**అభ్యర్థుల బావితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తం.. స్ట్రాంగ్ రూములకు చేరిన ఈవీఎంలు..**

**స్ట్రాంగ్ రూంలకు మూడంచెల భద్రత.. జూన్ 4న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం..**

**ఎన్నికల పరిశీలకులు,ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్..**

రాజేంద్రనగర్,మే 14(ప్రభాత ఉదయం): చేవెళ్ల పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఈనెల 13వ తేదీ సోమవారం ప్రశాంతంగా ముగిసింది.ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకొని తమ బాధ్యతను నెరవేర్చారు.ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో భద్రంగా నిక్షిప్తమయ్యాయి.ఓటరు తీర్పు ఎటు వైపు ఉన్నదో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపులో తేలనున్నది.. అప్పటివరకు అన్ని పార్టీల నాయకుల్లో ఉత్కంఠ తప్పని పరిస్థితి నెలకొన్నది.పోలింగ్ ముగియగానే ఈవీఎంలను భారీ బందోబస్తు మధ్య రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలోని పోదాముకు తీసుకువచ్చారు.అనంతరం ఎన్నికల ఏజెంట్లు,అధికారుల సమక్షంలో మంగళవారం తెల్లవారుజామున బ్యాలెట్ బాక్సులకు సీలు చేశారు. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక పర్యవేక్షణలో రాజేంద్రనగర్ నియోజకవర్గ రిటర్ణింగ్ అధికారి వెంకట్ రెడ్డి సమక్షంలో అన్ని బ్యాలెట్ లను మూడు ట్రక్కులలో లెక్కింపు కేంద్రమైన చేవెళ్లలోని బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కాలేజ్ కి కట్టుదిట్టమైన పోలీస్ బలగాల మధ్య తరలించి..స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు.లెక్కింపు కేంద్రాల్లోనే స్ట్రాంగ్ రూములు ఉండేలా చర్యలు తీసుకున్నారు.ప్రతి స్ట్రాంగ్ రూమ్ వద్దమూడంల సాయుధ పోలీసు బలగాలతో భద్రతా చర్యలు చేపట్టారు.మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు (సీఏపీఎఫ్, ఐటీబీపీ),రెండో అంచెలో ఆర్మ్డ్ రిజర్వ్ బలగాలు,మూడో అంచెలో స్థానిక సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుంది.చేవెళ్ల పార్లమెంట్ 7 అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం మిషన్లను వేర్వేరుగా భద్రపరిచారు.కేంద్ర బలగాలు స్ట్రాంగ్ దగ్గర విధులు నిర్వహిస్తున్నాయి.అనుమతి లేకుండా ఎవరిని కూడా లోపలికి పంపడం లేదు.

# ప్రజాస్వామ్య భద్రంగా అధికారులు పోలింగ్ నిర్వహించారు: ఎన్ మల్లారెడ్డి

**పోలింగ్ నిర్వహించిన అధికారులకు ధన్యవాదాలు**



బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి

రాజేంద్రనగర్, మే14(ప్రభాత ఉదయం) పార్లమెంట్ ఎన్నికలు అధికారులు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించారని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ... ఈ నెల 13 వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో పోలింగ్ జరిగిందన్నారు. ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించిన ఎన్నికల కమిషనర్ , విధులు నిర్వహించిన పోలీసు , రెవెన్యూ , మున్సిపల్ సిబ్బందికి ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సహకరించిన అధికారులందరికి ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతి ఓటరు మహాశయులకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను జాగృతం చేసిన కార్యకర్త సోదరులందరికి ధన్యవాదాలు తేపియజేసారు.. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కకుళారం కృష్ణ (కిట్టు) జయానంద్ రెడ్డి, అత్తాపూర్ డివిజన్ ప్రధానకార్యదర్శి సాయి యాదవ్, యువమోర్చా అధ్యక్షులు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల మహిళలకు శుభవార్త

**ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం..**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్**



రాజేంద్రనగర్,మే14(ప్రభాత ఉదయం) నిరుద్యోగ యువత,విద్యార్థులు,గృహిణిలకు అండగా నిలవాలని ఉద్దేశంతో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులకు సంబంధించి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ తెలిపారు.మంగళవారం మైలార్ దేవులపల్లి లో విలేకరుల సమావేశం నిర్వహించి కోర్సుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఖాదర్ మాట్లాడుతూ... 45 రోజుల పాటు శిక్షణ తరగతులు ఉంటాయని చెప్పారు.రిజిస్ట్రేషన్ ఫీజు 200 రూపాయలుగా తెలిపారు.విద్యార్థులు,నిరుద్యోగ యువత, గృహిణిలకు ఉపయుక్తంగా ఉండే ఈ కోర్సుల్లో చేరేందుకు కనీసం పదో తరగతి పాసైనవారు అర్హులని,ఎటువంటి వయోపరిమితి లేదని వివరించారు.ఆసక్తి ఉన్నవారు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని,సీట్లు పరిమితంగా ఉన్నందున 'ముందు వచ్చినవారికి ముందు' ప్రాతిపదికన కేటాయిస్తామని స్పష్టం చేశారు.వృత్తి శిక్షణ తరగతులను మైలార్ దేవ్ పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఇతర వివరాలకు 8885128982 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



# కాంగ్రెస్ పార్టీ కోసం పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్‌పల్లి,మే 14 (ప్రభాత ఉదయం) ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారందరికీ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అనంతరం బాలానగర్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడ్డ పార్టీ అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతిఒక్కరికి కృత్షత, అభినందనలు తెలిపారు. అన్ని సర్వేలు, రిపోర్టులు మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతొ గెలవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, నియోజకవర్గం సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు , గాలి బాలాజీ, రఘు, సాదు ప్రతాప్ రెడ్డి, బషీర్ భాయ్ ,టోచర్, గోపాల్ చౌదరి పిడికిడి, మోహన్ రెడ్డి, బాకీ భాయ్ , రాజేందర్ డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, మధు, కృష్ణ రాజపుట్, కె. రమేష్, ప్రవీణ్,మహిళా నాయకురాలు పుష్పారెడ్డి, రమాదేవి, రేష్మా, జ్యోతి, రజిత ,కృష్ణవేణి, జోజమ్మ, భరతమ్మ, రాధా, మారుతి, విజయలక్ష్మి, రేణుక, స్వరూప, బండి సుధా పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయం

**కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారందరికీ పాదాభివందనాలు...**

**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్...**



కూకట్‌పల్లి,మే 14 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి లక్ష కోట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కష్టపడి పనిచేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ పాదాభివందనాలు తెలిపారు. గత నెల రోజులుగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, రాత్రనకా, పగలనకా అభ్యర్థి విజయం కోసం శక్తివంచన లేకుండా కృషిచేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మరోమారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సోమవారం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# శివరాజ్ దంపతులకు స్వాగతం పలికిన మాజీ కౌన్సిలర్ వెంకటేష్



రాజేంద్రనగర్, మే 14(ప్రభాత ఉదయం) విదేశీ పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న మిత్రుడు శివరాజ్ దంపతులకు బాబుల్ రెడ్డి నగర్ మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ స్వాగతం పలికారు. శివరాజ్ దంపతులు ప్రపంచంలోనే పరుద్దేశాల్లో విహార యాత్ర కోసం బయలుదేరి విహరించి తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. మిత్రుడు శివరాజ్ విదేశీ పర్యటన చేసుకొని సందర్భంగా స్వాగతం పలుకుతూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు

# ఘనంగా రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ జన్మదిన వేడుకలు



రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు

రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ చేత కేక్ కట్ చేయించిన పాస్టర్లు





బుద్వేల్, మే14(ప్రభాత ఉదయం) : మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గానగర్ లో గల ఏలోహిమ్ గాస్పెల్ చర్చ్ పాస్టర్, రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సహచర పాస్టర్లందరు కలసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేశారు. జన్మదిన వేడుకలలో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె. సుందర్ పాల్, కోశాధికారి రెవరెండ్ జాలిగం పాల్ పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులు పాస్టర్ పాల్ దేవరాజ్, రెవరెండ్ ఆనంద్ పాల్, రెవరెండ్ జాన్ వెస్లీ, పాస్టర్ లాజరస్, పాస్టర్ ప్రమోద్, పాస్టర్ శ్రీకాంత్, సీహెచ్ ఎలియాజర్ అభిషేక్, బ్రదర్ ఎ డానియెల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## యశ్ టాక్సిక్‌లో హ్యూమా ఖురేషి



'కేజీఎఫ్' చిత్రం పాన్ ఇండియా స్థాయి సక్సెస్ కావడంతో యశ్ క్రేజ్ మామూలుగా పెరగలేదు. పాన్ ఇండియాలో గుర్తింపు పొందిన స్టార్స్‌లో అతను కూడా ఒకడిగా స్థానం సంపాదించుకున్నారు. ఆయన తదుపరి చిత్రం 'టాక్సిక్'. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో నయనతార ఓ ప్రధాన పాత్రపోషిస్తునట్లు ఇప్పటికే వార్తలు హల్‌చల్ చేశాయి. ఇప్పుడు ఇందులో మరో పాత్రలో బాలీవుడ్ భామ హ్యూమా ఖురేషీ ఎంపిక అయినట్లు సమాచారం అందింది. ఇందులో ఆమె పాత్ర పూర్తిగా యాక్షన్ తరహాలో ఉంటుందని చిత్ర వర్గాల నుంచి సమాచారం. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉ ందని ఇప్పటికే యాష్ తెలిపారు. దానికోసం యూఎస్‌లోని కొన్ని ప్రముఖ అంతర్జాతీయ వీఎఫ్ఎక్స్ స్టూడియోలతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా వెర్షన్, ఇంటర్నేషనల్ వెర్షన్‌గా రెండు రూపాల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ విడుదల కానుంది.

## నేడు డబుల్ ఇస్మార్ట్ వీడియో విడుదల

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఇస్మార్ట్' శంకర్. 2019లో విడుదలైన ఈ చిత్రం అటు పూరి, ఇటు రామ్‌కు ఓ డిఫరెంట్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ మూవీ కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' వస్తోంది. మే 15వ తేదీన ఈ మూవీకి సంబంధించి 85 సెకన్ల వీడియోను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో 'డబుల్ ఇస్మార్ట్ రీక్యాప్' అంటూ స్పెషల్ వీడియో పూరి జగన్నాథ్ విడుదల చేశారు. 'ఇస్మార్ట్ శంకర్' మూవీలోని సన్నివేశాలతో పాటు అప్పుడు థియేటర్స్‌లో అభిమానులు చేసిన సందడితో కూడిన సన్నివేశాలను ఇందులో పొందుపరిచారు.




## సైంధవితో తెగదెంపులు చేసుకున్న జివి ప్రకాశ్



### ఇద్దరం విడిపోతున్న ప్రకటన

తమిళ సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ ఆయన భార్య గాయని సైంధవితో విడిపోతున్నట్లు ప్రకటించారు. 11 ఏళ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు పలుకుతున్నట్లు ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్టు చేశారు. ఆస్కార్ అవార్డ్ విన్నర్ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ మేనల్లుడు. అయిన జీవీ ప్రకాశ్.. 2013లో తన బాల్య స్నేహితురాలు సైందవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. 2020లో వారికి ఓ కూతురు పుట్టింది. ప్రస్తుతం పలు కారణాల వల్ల ఇద్దరూ విడిపోతున్నారు. 'చాలా ఆలోచించిన తర్వాత 'సైంధవి, నేను 11 ఏళ్ల వైవాహిక బంధానికి వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాం. మానసిక ప్రశాంతత, ఇద్దరి జీవితాల్లో మెరుగుకోసం ఒకరికొకరం పరస్పర గౌరవంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇలాంటి కీలక తరుణంలో మా ప్రైవసీకి భంగం కలిగించకుండా ఉండేందుకు మీడియా, స్నేహితులు, అభిమానులు మా నిర్ణయాన్ని అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాం. ఇక నుంచి మేము వేరవుతున్నట్లు అంగీకరిస్తున్నాం. ఈ నిర్ణయం ఇద్దరికీ ఉత్తమమని నమ్ముతున్నాం. ఈ క్లిష్ట సమయంలో మీ మద్దతు చాలా అవసరం' అని జీవీ ప్రకాశ్ పేర్కొన్నారు. తమిళంతోపాటు, తెలుగులో కూడా ఎన్నో హిట్ చిత్రాలకు జీవీ సంగీతం అందించారు. యుగానికి ఒక్కడు, రాజా రాణి, 'అసురన్', 'సురరై పోట్రు' లాంటి సూపర్ హిట్ చిత్రాలకు పాటలు అందించిన ఆయన తెలుగులో ఉల్లాసంగా ఉత్సాహంగా, 'డార్లింగ్', ఎందుకంటే ప్రేమంటా, ఒంగోలు గిత్త, రాజాధి రాజా, జెండాపై కపిరాజు తదితర చిత్రాలకు సంగీతం అందించారు. హీరోగా 15 చిత్రాల్లో నటించారు.

## రిలీజ్‌కు రెడిగా ఉన్న విక్రమ్...తంగలాన్



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తోన్న హిస్టారికల్ డ్రామా తంగలాన్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని అప్‌డేట్ వచ్చిందని తెలిసిందే. తాజాగా దీనిపై మరో వార్త వచ్చేసింది. తంగలాన్ జూన్ 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుండటం దాదాపు ఫైనల్ అయినట్టేనని దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి స్పెషల్ వీడియోను షేర్ చేయగా.. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలిసిపోతుంది.



లక్ష్మమ్మ కు నివాళులు అర్పిస్తున్న అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు

## సబ్ రిజిస్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వడ్డేమాన్ లక్ష్మమ్మకు ఘనంగా నివాళులు

### లక్ష్మమ్మ ఉద్యోగి సేవలు మారువలేనివి: దస్తవేజుల లేఖరీల జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య

### ఆమె ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం

షాద్ నగర్,మే14(ప్రభాత ఉదయం):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జిల్లా దస్తా వేజుల జిల్లా అధ్యక్షులు వెంకటయ్య ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వడ్డేమాన్ లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.అందులో భాగంగా ఈరోజు ఫారూఖ్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది,దస్తవేజు లేకర్లు ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలు కొనియాడారు.గత కొంతకాలంగా ఆమె క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్నారు.నిన్న అనారోగ్యంతో అనారోగ్యం తీవ్రం కావడంతో ఆమె మృతి చెందినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.సీనియర్ అసిస్టెంట్ గా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆమె సేవలు మరువలేనివని తోటి సిబ్బంది పేర్కొన్నారు.వడ్డేమాన్ లక్ష్మమ్మ సొంత గ్రామం నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలం నడిగడ్డలో రేపు.అనంతరం ఆమె ఆత్మ శాంతింపజేయాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్యక్రమంలో దస్తా వేజుల జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, పట్టణ దస్తవేజుల అధ్యక్షుడు ఒగ్గు కిషోర్,ఇంచార్జి రిజిస్టర్ రాధిక,అనిల్,శ్రీకాంత్ రెడ్డి,రాజేష్,అర్షద్,రవి,చందర్ రాజ్,విజయ్ సురేష్,అడ్డేట్ల రాజు,అడ్డే ట్ల శివ,ఆధామ్,నరేందర్,వీరెందర్,చిట్టిబాబు,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మణపల్లి బాల్ రాజ్ ముదిరాజ్ గురుస్వామి జన్మదిన వేడుకలు



బ్రహ్మణపల్లి బాల్ రాజ్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు



జన్మదిన వేడుకలలో సరదాగా...



ఇంట్లో కేక్ కట్ చేస్తూ...

బుద్వేల్, మే14(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీ వాస్తవ్యులు, గురు స్వామీ బ్రహ్మణపల్లి బాల్ రాజ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. 50 సంవత్సరాల జన్మదిన వేడుకలు సందర్భంగా ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం హిమాయత్ సాగర్ అలీ ఫామ్ హౌస్ లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు హాజరైన స్నేహితులు బ్రహ్మణపల్లి బాల్ రాజ్ ముదిరాజ్ ను పూల గుచ్చాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆడి పాడారు.

**గురుస్వామిగా....**

బ్రహ్మణపల్లి బాల్ రాజ్ గురుస్వామి అయ్యప్ప భక్తుడిగా పేరు గాంచారు. బోనాల పండుగ సందర్భంగా కూడా ఆయన తొట్టెల ఊరేగింపు ను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.

**మంచి గాయకుడు బాల్ రాజ్ ముదిరాజ్. :**

బ్రహ్మణపల్లి బాల్ రాజ్ ముదిరాజ్ మంచి గాయకుడు కూడ. ఆయన అయ్యప్ప గీతాలతో పాటు భజన గీతాలు, తత్వాలు ఎంతో చక్కగా ఆలపిస్తారు.

**నిండా నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించిన శ్రేయోభిలాషులు :**

పది మందికి మేలుచేస్తు, ఆధ్యాత్మిక చింతన కలిగిన బ్రహ్మణపల్లి బాల్ రాజ్ ముదిరాజ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని శ్రేయోభిలాషులు భగవంతున్ని ప్రార్థించారు.

# రాష్ట్రంలో పన్నెండు పార్లమెంటు స్థానాలు బిజేపివే

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు బాబయ్య

### షాద్ నగర్లో బిజెపికి భారీ మెజారిటీ

### పార్టీలకు అతీతంగా ఓట్లు సాధించాం

### అరుణమ్మను ఆదరించినందుకు కృతజ్ఞతలు



సమావేశంలో మాట్లాడుతున్న షాద్ నగర్ అసెంబ్లీ బిజెపి ఇన్చార్జ్ బాబయ్య

షాద్ నగర్,మే14(నమస్తే ఉదయం):దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరూ అన్ని వర్గాలు ముందుకు వచ్చి బిజెపికి మద్దతుగా నిలిచారని,మరోసారి దేశంలో మోడీ మ్యానియానే బిజెపిని గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,షాద్ నగర్ సీనియర్ నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,కమ్మరి భూపాల చారి తదితరులు.మంగళవారం ఏబి కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...రాష్ట్రంలో పన్నెండు పార్లమెంటు స్థానాలు బిజేపివే అని అన్నారు.షాద్ నగర్లో బిజెపికి భారీ మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అటు దేశంలో గానీ ఇటు తెలంగాణలో గానీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మలేదని తెలిపారు.అందరి కృషితో బిజెపి మరోసారి ముచ్చటగా మూడోసారి రాబోతుందని అన్నారు.పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్,కాంగ్రెస్ కార్యకర్తలు,మద్దతుదారులు,అభిమానులు కూడా చాలామంది మోడీ నాయకత్వా న్ని బలపరిచారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ముఖ్యంగా రాష్ట్రంలో కొన్ని సర్వేల ప్రకారం 12 పార్లమెంటు స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోబోతుం దని అన్నారు.ఎన్నికల సందర్భంగా కర్షకులు కార్మికులు రైతులు మహిళలు విద్యార్థులు యువత అన్ని వర్గాలు మోడీ నాయకత్వాన్ని బలపరిచారని అన్నారు.మూడు అంచెల్లో పకడ్బందీగా ప్రచారం నిర్వహించిన బిజెపి ఎన్నికల్లో సక్సెస్ దిశగా ఓట్లు రాబట్టిందని అన్నారు.ముఖ్యంగా ఆ శ్రీరాముడి చల్లని ఆశీస్సులతోనే డీకే అరుణ గెలుపు ఖాయం అయిందని,దాదాపు లక్ష మెజార్టీతో గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.400 ఎంపి సీట్ల పిలుపుతో భారత ప్రధాని మోడీ మరోసారి ప్రధానమంత్రి కాబోతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.మహబూబ్ నగర్ పార్లమెంటులో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు ఏకతాటిపైకి వచ్చి బిజెపి అభ్యర్థి డీకే అరుణకు భారీగా ఓట్లు వేయడం ఎంతో శు భ పరిణామమని,ఎన్నికల్లో డీకే అరుణ కచ్చితంగా గెలిచి తీరుతారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎక్కడ చూసినా మోడీ చరిష్మా, డీకే అరుణ ప్రభావం స్పష్టంగా కనిపించిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలను పోల్చితే 100 రెట్లు బిజెపి ఓట్ల శాతం పెరగడం కార్యకర్త లను సంతోషాన్ని గురిచేస్తుందని అన్నారు.ఇది సమిష్టి కృషి అని,కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశారని అన్నారు.బీఆర్ఎస్ పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పో యిందన్నారు.స్వచ్ఛందంగా బిజెపిని ప్రజలు ఆదరించారని అన్నారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఓటుకు నోటు పంచిందని మద్యం ఏరులై పారిందని అయినా ప్రజలు ఎక్కడ వారి మనస్సు చెదరకుండా బిజెపికి ఓట్లు వేశారంటే మోడీ,డీకే అరుణ చరిష్మా ఎంతో గొప్పదని అన్నారు.దక్షిణ తెలంగాణలో మహబూబ్ నగర్,చేవెళ్లకు సాటిలేదని అన్నారు.బిజెపి గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారు అంటూ ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా,అసత్య ఆరోపణలు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు.దేశాన్ని ఏకతాటిపై నడిపే ఏకైక శక్తి ప్రధాని మోడీ అన్న విషయం మరోసారి రుజువు కాబోతుందని అన్నారు.అదేవిధంగా అసెంబ్లీలో కష్టపడ్డ పార్టీ శ్రేణులకు మీడియాకు ఇతర వర్గాలకు ధన్యవాదాలు అంటూ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి,కక్కునూరి వెంకటేష్ గుప్తా,వంశీ,అడ్వకేట్ మనోహర్ రెడ్డి,భూషణ్,పద్మ కృష్ణయ్య,సిహెచ్ చెన్నయ్య,డాక్టర్ జడల వెంకటేష్,శ్రీశైలం,కురుమయ్య,రిషికేష్,మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ రావు,గూడెం స్వామి,కురుమయ్య,రఘు రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.